

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అదే రోజు పూర్తిస్థాయి బడ్జెట్

2



మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఆదివారం రాత్రి పారిశ్రామిక వేత్త సుధాకర్ చౌదరి కుమార్తె శ్రీకేయూర వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు. వధూవరులు శ్రీకేయూర, చంద్రవదన్‌ను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు.

# మంత్రదండం తిప్పిన మంత్రి లోకేష్

ఒక్క జూమ్ కాల్‌తో..

## రూ.1,40,000 కోట్ల పెట్టుబడులు!

- రాష్ట్రానికి ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్ రావటం వెనక యువనేత మంత్రాగం
- భారీ స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు యోచిస్తున్నారని తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన మంత్రి లోకేష్
- ఒక్కసారి మాట్లాడటంతోనే వారిని ఒప్పించిన చాతుర్యం
- వ్యక్తిగతంగా అతిపెద్ద విజయం



- వివరాలు 2లో..

## సొంతగడ్డపై టీమిండియాకు ఘోర పరాభవం

12

## చంద్రబాబు ప్రజా ముఖ్యమంత్రి

- కొనియాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి సీఎం భరోసా ఇచ్చారని వెల్లడి
- మూలపేట పోర్టుకు అనుసంధానంగా పలు పరిశ్రమలు
- అభివృద్ధితో జిల్లా నుంచి వలసల నివారణ



- వివరాలు 4లో..

# రాజకీయ రాబందుల్లా వైసీపీ నేతలు

- ఎక్కడ ఘోరం జరిగినా దిగజారుడు విమర్శలు
- చిన్నారులపై హత్యాచారాలను ఖండించాల్సిందే
- అయితే వైసీపీ నేతల నీచ రాజకీయాలు తగవు
- ధ్వజమెత్తిన హోం మంత్రి అనిత
- వడమాలపేట హత్యాచార బాధిత బాలిక కుటుంబానికి పరామర్శ
- రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత
- ఇల్లు నిర్మించి, బాలిక తండ్రికి ఉద్యోగం ఇస్తామని హామీ



3

## త్వరలో నూతన పెన్షన్లు మంజూరు

- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి
- రొద్దంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న మంత్రి
- మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తాం
- మండల కేంద్రాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం

- వివరాలు 6లో..

## జగన్ దుర్మార్గపు చర్యలే అతడిని ఓడించాయి

- క్రీడాకారుల స్థలాలు కూడా విడిచిపెట్టని నీచుడు
- జగన్ విలాసాలకు విశాఖలో వాటర్ గేమ్స్ క్రీడాకారులు బలి
- హెలిప్యాడ్ కోసం శాప్ భూమి ఆక్రమణ
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం

4

## ప్రభుత్వం చేస్తున్న మంచిపై విస్తృతంగా ప్రచారం

- కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్ణయం
- నెల్లూరులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్ అధ్యక్షతన మూడు పార్టీల సమావేశం
- కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణపై చర్చ
- సోమశిల, కండలేరు జలాశయాల అభివృద్ధికి కృషి చేస్తానన్న మంత్రి ఫరూక్

6

చైతన్యరథం

# రాజకీయ రాబందుల్లా వైసీపీ నేతలు

- ఎక్కడ ఘోరం జరిగినా దిగజారుడు విమర్శలు
- చిన్నారులపై హత్యాచారాలను ఖండించాల్సిందే
- అయితే వైసీపీ నేతల నీచ రాజకీయాలు తగవు
- ధ్వజమెత్తిన హోం మంత్రి అనిత
- వడమాలపేట హత్యాచార బాధిత బాలిక కుటుంబానికి పరామర్శ
- రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత
- ఇల్లు నిర్మించి, బాలిక తండ్రికి ఉద్యోగం ఇస్తామని హామీ



తిరుపతి (చైతన్యరథం): మహిళలు, చిన్న పిల్లలపై అత్యాచార ఘటనలను వైసీపీ నేతలు రాజకీయం కోసం వాడుకుంటున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు రాజకీయ రాబందుల్లా మారిపోయారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబాన్ని హోం మంత్రి అనిత ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రకటించిన రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు చిన్నారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. చిన్నారి తల్లి కోరిక మేరకు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. బాలిక తండ్రికి ఉద్యోగం కల్పిస్తున్నామని చెప్పారు. చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి హత్యాచారాలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అభం,శుభం తెలియని చిన్న పిల్లను చాక్లెట్ పేరుతో తీసుకెళ్లి హత్యాచారం చేయడం తల దించుకునే చర్య అని ధ్వజమెత్తారు.

**చిన్న పిల్లల మరణాలపైనా రాజకీయమా?**

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. కామాంధులు రెచ్చిపోయిన ప్రతి చోటకు చేరి బాలికలు, మహిళలపై అఘాయిత్యాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు వైసీపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని హోంమంత్రి ధ్వజమెత్తారు. ఇలాంటి సమయంలో బుద్ధి ఉన్నవారు ఎవరూ రాజకీయం చేయరు. చిన్న పిల్లల మరణాలను రాజకీయంగా వాడుకునే రాబందులు ఉన్నారు. దిశ చట్టం యాప్ ఉంటే ఇలాంటివి జరగవని వైకాపా నేతలు అంటున్నారు. అసలు ఉనికిలోనే లేని దిశ చట్టం గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గత ఐదేళ్లలో సగటున ప్రతి 8 గంటలకు మహిళలపై ఒక దాడి జరిగింది. మరి అప్పుడు దిశ చట్టం ఏమి చేసింది. దిశ యాప్ అంటూ వైసీపీ నేతలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. క్రైం రికార్డు చూస్తే గత ఐదేళ్ళలో ఇలాంటి ఘటనలు ఎన్నో ఘటనలు జరిగాయి. అప్పుడు ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరించింది. ప్రస్తుతం ఎక్కడ ఘటన జరిగినా కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలవటమే కాకుండా, నిందితులను గంటల్లోనే అరెస్ట్ చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యాచారాలు జరిగాయి. అప్పుడు బయటకు రాని వైసీపీ నేతలు నేడు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరైనది కాదు. దేవుడు కూడా ఇలాంటి వారిని క్షమించడని హోం మంత్రి అనిత దుయ్యబట్టారు.

**షర్మిలకు జరిగిన అన్యాయం వైసీపీ నేతలకు పట్టదా..**

గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాలు నిర్వీర్యం చేసి గంజాయి, నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా అందుబాటులోకి తెచ్చి యువత వాటికి బానిసలుగా మారేలా వ్యవహరించారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో పోలీస్ శాఖను నిర్వీర్యం చేశారని అనిత మండిపడ్డారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి అధికార పార్టీపై అవాకులు, చవాకులు పేలిన వైసీపీ నేతలు.. ఆ పార్టీ అధినేత జగన్ చేతిలో మోసానికి గురైన షర్మిల వద్దకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్తున్న ఆ నాయకులంతా అన్న జగన్ వల్ల వంచనకు గురైన షర్మిలకు అండగా ఎందుకు నిలబడలేదని అనిత సూటిగా ప్రశ్నించారు.

**రోజా విమర్శలు హాస్యాస్పదం**

వడమాలపేటలో చిన్నారిపై హత్యాచారం చాలా బాధాకరమని హోంమంత్రి అనిత అన్నారు. ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కేసులో నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని అనిత అన్నారు. మూడు నెలల్లో శిక్ష పడేలా ప్రత్యేక కోర్టుకి కేసుని తీసుకెళ్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. నిందితుడికి వ్యతిరేకంగా పటిష్టమైన సాక్షాధారాలను పోలీసులు కోర్టుకు నివేదిస్తారన్నారు. నేరాల అదుపునకు రాష్ట్రంలో సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నాం. సీఎం చంద్రబాబు ప్రతి ఆడబిడ్డను సొంత బిడ్డగా చూస్తున్నారు. చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు. మద్యంపై మాజీ మంత్రి రోజా చేస్తున్న రాద్ధాంతం హాస్యాస్పదం. వైసీపీ హయాంలో మద్యం ఏరులై పారింది. ఈ విషయం అప్పుడు రోజాకు తెలియలేదా అని హోం మంత్రి అనిత ధ్వజమెత్తారు.

**మహిళల భద్రతకు పటిష్ట చర్యలు**

ఏపీలో గంజాయి సాగు అరికట్టేందుకు డ్రోన్‌లు వినియోగిస్తున్నట్లు అనిత వెల్లడించారు. గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు త్వరలో ప్రత్యేక కిట్లు అందుబాటులోకి రానున్నట్లు ఆమె తెలిపారు. గంజాయి సాగును అరికట్టి, గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నాం. నార్కోటిక్ వింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. గంజాయిపై ఉక్కుపాదం మోపి కట్టడి చేస్తున్నాం. బాధితుల పక్షాన నిలబడడమే కాదు, ఇలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మహిళా సాధికారతకు, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం గతంలోనే మహిళా సాధికారత దిశగా మొదటగా మహిళా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అనిత స్పష్టం చేశారు.

**ఏం జరిగిందంటే..**

కేవీబీ పురం మండలానికి చెందిన దంపతులు బతుకుదెరువు నిమిత్తం ఇద్దరి పిల్లలతో కలిసి అత్తగారి ఊరైన వడమాలపేట మండలానికి వచ్చారు. చిన్న పిల్లలిద్దరినీ వారి అమ్మమ్మ వద్ద ఉంచి ఇరువురు పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే పిల్లలకు మామ వరసయ్యే సుశాంత్ అనే వ్యక్తి తరచూ వారి వద్దకు వచ్చేవాడు. శుక్రవారం సాయంత్రం చాకెట్లు ఇస్తానని చెప్పి మూడున్నరేళ్ల బాలికను పాఠశాల సమీపానికి తీసుకెళ్లాడు. అనంతరం అత్యాచారం చేసి అతి దారుణంగా హత్య చేశాడు. మృతదేహాన్ని మరుగు కాలువలో పూడ్చిపెట్టేశాడు. అదే రోజు సాయంత్రం పని నుంచి ఇంటి వచ్చిన బాలిక తల్లిదండ్రులకు కుమార్తె కనిపించలేదు. వారు ఎంత వెతికినా చిన్నారి ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. దీంతో హత్యాచార ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు హోంమంత్రి అనిత బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.





# కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట





- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- ప్రతిభావంతులైన బలిజ విద్యార్థులకు పురస్కారాలు అందజేత
- నెల్లూరులోని బలిజ (కాపు) భవనాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతామని హామీ

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యకు, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరులోని బలిజ (కాపు) భవన్‌లో డాక్టర్ పోకల రవి సహకారంతో ఆదివారం బలిజ మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు అందజేసే కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణను బలిజ సంఘం నేతలు గజమాల, శలవాలతో ఘనంగా సత్కరించారు. అక్కడికి విచ్చేసిన విద్యార్థులతో మంత్రి నారాయణ ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం 104 మంది బలిజ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ బలిజ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డాక్టర్ పోకల రవి సహకారంతో 104 మందికి రూ.4.80 లక్షల నిధులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. టీడీపీ హయాంలో కాపు భవన్‌కు అన్ని హంగులు తెచ్చామన్నారు. అయితే ఈ భవనాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా బలిజ (కాపు) భవనంలోకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ భవనంలో తొలిసారిగా పేద విద్యార్థులకు పురస్కారాలు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ పోకల రవి, వారి మిత్రబృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో కాపు, బలిజ భవన్‌లో మిగిలిన పనులన్నీ పూర్తి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# చంద్రబాబు ప్రజా ముఖ్యమంత్రి

- కొనియాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి సీఎం భరోసా ఇచ్చారని వెల్లడి
- మూలపేట పోర్టుకు అనుసంధానంగా పలు పరిశ్రమలు
- అభివృద్ధితో జిల్లా నుంచి వలసల నివారణ



శ్రీకాకుళం (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని ప్రజా ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన చాలా నిరాడంబరంగా జరిగిందని ఆయన తెలిపారు. అదే గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాల పర్యటన సందర్భంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు శుక్ర, శనివారాల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో జరిపిన పర్యటన విజయవంతమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదివారం శ్రీకాకుళంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన దిగ్విజయంగా జరిగిందన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని తెలిపారు. అందుకే తెలుగుదేశం పార్టీకి ప్రజలు అఖండ విజయాన్ని అందించారని చెప్పారు. ఒక ముఖ్యమంత్రి.. జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించటం గతంలో ఎప్పుడు, ఎక్కడా లేదన్నారు. ఈ సమీక్ష సందర్భంగా జిల్లాలోని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని వివరించారు. జిల్లా సమస్యలపై సీఎం చంద్రబాబు చాలా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ జిల్లాలో గత ఐదేళ్లలో నీటి పారుదల వ్యవస్థను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందంటూ కేంద్రమంత్రి మండిపడ్డారు.

**త్వరితగతిన మూలపేట పోర్టు పనులు**

జిల్లాలోని వంశధార పేజ్-2 ద్వారా 90 టీఎంసీల నీటిని అందుబాటులోకి తీసుకురావటానికి చర్యలు చేపడతామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలోని నదులను అనుసంధానం చేయటానికి గతంలోనే ఓ ప్రయత్నం చేశామన్నారు. నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌లో భాగంగా అసంపూర్తిగా ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో ఆదేశించారని ఆయన తెలిపారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వలసల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందుకోసం మూలపేట పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. ఇక మూలపేట పోర్టుకు అనుసంధానంగా పారిశ్రామికాభివృద్ధి సైతం చేపట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. అందుకోసం మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**అరసవెల్లి ఆలయ అభివృద్ధి**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన అరసవెల్లి అభివృద్ధికి సైతం చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ దేవాలయాన్ని అభివృద్ధి పరుస్తామని చెప్పారు. ఈ ఆలయాభివృద్ధిని కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్‌లో భాగంగా చేపడతామని వివరించారు. ఇక జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు సైతం తీసుకుంటామని ఆయన జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లాలో విస్తృతమైన భూ వనరులు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను సైతం జిల్లాకు ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# జగన్ దుర్మార్గపు చర్యలే అతడిని ఓడించాయి

- క్రీడాకారుల స్థలాలు కూడా విడిచిపెట్టని నీచుడు
- జగన్ విలాసాలకు విశాఖలో వాటర్ గేమ్స్ క్రీడాకారులు బలి
- హెలిప్యాడ్ కోసం శాప్ భూమి ఆక్రమణ
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం

విశాఖపట్నం (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో సైకో జగన్ చేసిన దుర్మార్గపు చర్యల వల్లే అతడు ఓడిపోయాడని, ఆ విషయం అతనికి తెలిసినప్పటికీ ఎందుకు ఓడిపోయానో తెలియడం లేదంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నాడని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. క్రీడాకారుల ఆటస్థలాలను సైతం ఆక్రమించుకున్న దౌర్భాగ్యుడు జగన్‌రెడ్డని దుయ్యబట్టారు. విశాఖపట్నం రుషికొండ బీచ్‌ను ఆనుకుని ఉన్న శాప్ భూమిని ఆదివారం ఆయన పరిశీలించారు. శాప్ పరిధిలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్‌కు సంబంధించిన భూమి ఆక్రమణకు సంబంధించి స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి ఆఖరికి క్రీడాకారుల భూమిని కూడా విడిచిపెట్టలేదన్నారు. 2002లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు ఎకరం భూమిని కేటాయించారన్నారు. అప్పటినుంచి ఈ ప్రాంతంలో శాప్‌తోపాటు వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఫెడరేషన్లు సంయుక్తంగా అనేక పోటీలను నిర్వహించేయున్నారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం క్రీడారంగాన్ని అణగదొక్కిందని, క్రీడాకారులను నాశనం చేసిందని మండిపడ్డారు. జగన్ తన హెలిప్యాడ్ కోసం శాప్ ఆధీనంలో ఉన్న వాటర్ స్పోర్ట్స్ స్థలాన్ని ఆక్రమించారన్నారు. రాత్రికి రాత్రే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులను, క్రీడాకారులను బెదిరించి స్థలాన్ని కబ్జా చేశారన్నారు. ఫలితంగా నాటి నుంచీ వాటర్ స్పోర్ట్స్ నిర్వహించలేదని, క్రీడాకారులు సైతం నష్టపోయారన్నారు. జీవితాంతం ఆయనే సీఎంగా భావించుకునే ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డాడని, అందుకే ప్రజలు జగన్‌కు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. ఆక్రమించుకున్న భూమిని తిరిగి శాప్ వెనక్కి తీసుకుంటుందని, ఈ సమస్యను సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టి స్థలాన్ని వెనక్కి తీసుకుంటామన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్‌కు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని, త్వరలోనే క్రీడాకారులు యథావిధిగా వాటర్ స్పోర్ట్స్ ఆడుకునేలా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్రా పేరుతో పేదక్రీడాకారుల సొమ్మును కాజేసిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలను వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు.








# చంద్రన్న పాలనలో భవన నిర్మాణ కార్మికులకు స్వర్ణ యుగం

**- తెలుగునాడు భవన నిర్మాణ కార్మిక సంఘం తొలి సమావేశంలో నేతల ఉద్ఘాటన**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు పాలనలో భవన నిర్మాణ కార్మికులకు స్వర్ణయుగం ప్రారంభమయిందని టీడీపీ ఎమ్మెల్సీలు, టీఎన్‌టీయూసీ నేతలు అన్నారు. తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీఎన్టీయూసీ) అనుబంధ విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగునాడు భవన నిర్మాణ కార్మిక సంఘం రిజిస్ట్రేషన్ చేయించిన తదుపరి తొలి సమావేశం ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగునాడు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ కమిటీల నియామకం, బలోపేతంపై చర్చించారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, టీఎన్టీయూసీ ఇన్చార్జి, దువ్వారపు రామారావు, ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దువ్వారపు రామారావు మాట్లాడుతూ టీఎన్టీయూసీ సభ్యులు కార్మిక లోకంలో చైతన్యం తీసుకువచ్చి గత ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేసి రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టెక్కలి నుండి కుప్పం వరకు కార్మిక చైతన్య బస్సు యాత్ర నిర్వహించి ఎన్డీఏ విజయానికి శ్రమించారన్నారు.

పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ కార్మికులను చైతన్య పరిచి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును తిరిగి పునర్నిర్మించి గత ప్రభుత్వం దారి మళ్లించిన రూ.1800 కోట్ల రూపాయలను తిరిగి భవన నిర్మాణ సంక్షేమ బోర్డులు జమ చేయించే విధంగా కృషి చేద్దామన్నారు. కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అందే విధంగా మనం కృషి చేస్తే మిగిలిన కార్మికులు కూడా మన యూనియన్ లో చేరేందుకు అవకాశం ఉంటుందని, ఆ దిశగా కార్మిక నాయకులు పనిచేయాలని సూచించారు. కార్మిక నాయకుని పనితనమే తోటి కార్మికులను ఆకర్షిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం వల్ల నిర్మాణరంగం ఊపందుకుందని కార్మికులకు నిత్యం పని దొరుకుతోందన్నారు. కార్మికుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వంలో మనం భాగంగా ఉన్నామన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో అమరావతి నిర్మాణం జరుగుతుందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రతి ఒక్క కార్మికునికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత మన కార్మిక నాయకుల పై ఉందని ఉద్బోధించారు.

గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ..భవన నిర్మాణం రంగం కుదేలయ్యి కార్మికులు పక్క రాష్ట్రాలకు వలసలు పోయి ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకోవటానికి కారణం గత ప్రభుత్వం ఇసుక విధానమే అని ధ్వజమెత్తారు. ఇసుక దొరకనివ్వకుండా చేసి పక్క రాష్ట్రాలకు తరలించి, రాష్ట్రంలో నిర్మాణాలు లేకుండా చేయడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. తిరిగి ఎన్ డి ఏ ప్రభుత్వంలో కార్మికులకు స్వర్ణ యుగం ప్రారంభం అయిందని కొనియాడారు.

రాష్ట్ర తెలుగునాడు భవన నిర్మాణ కార్మిక సంఘానికి జిల్లా కమిటీలు ఏర్పాటు చేసేందుకు 15 మందితో అడ్‌హాక్ కమిటీని నియమించారు. అడ్‌హాక్ కమిటీ సభ్యులు...

1. పొన్నమళ్ళ కొండబాబు. 2. ఎస్.కె ఉమర్ వలి.3. జిక్కి అప్పన్న. 4. కిన్నెర శ్రీనివాసరావు. 5. ఎద్లూరి నిరీక్షణరావు.6. ఎన్. శాంతి కుమార్. 7. ఎస్.కె షానవాజ్ 8. మెరుగు మాల సాంబశివరావు. 9. టంటం సత్యనారాయణ. 10. శ్రీనివాసచారి. 11. పి మోహన్. 12. తుమ్మలపల్లి పుల్లారావు. 13. ఎన్ రమణ. 14. లక్కిశెట్టి కనకారావు. 15. కుంచావు వెంకటేష్

ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ ఇన్చార్జిలు రెంటపల్లి శ్యామ్, కోగంటి లెనిన్ బాబు, అంబూరు సింధుజ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబూరు మల్లికార్జునరావు, రాష్ట్ర కార్యదర్శులు నాగోతి శివాజీ, మొకర ఆదిబాబు, బుస్సే నాగ ప్రసాద్, నిరీక్షణరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్కిశెట్టి కనకారావు, జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, సుంకర విష్ణు కుమార్, విక్రమ జగన్నాథం, కొండవీటి శివయ్య, పొన్నమళ్ళ కొండబాబు, నాగార్జున, జిల్లా కార్యదర్శి పళ్లెం సుబ్బారావు, నియోజవర్గ అధ్యక్షులు బురుసు శివయ్య, పుల్లారావు, వివిధ జిల్లాల నుంచి భవన నిర్మాణ రంగ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం

**- నెల్లూరు డీఆర్‌సీ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్**

**- వివిధ శాఖల పనితీరుపై సమగ్రంగా చర్చ**

**- పలు సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యేలు**



నెల్లూరు (చైతన్యరథం) : ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖల మంత్రి, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి (డీఆర్‌సీ) సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సమావేశంలో అనేక ముఖ్యమైన శాఖల పనితీరుపై కూలంకషంగా చర్చించామన్నారు. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలను ఆచరణలోకి తీసుకురావాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు అన్నివిధాల అందుబాటులో వుండి, వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తనను నియమించినందున సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులందరూ హాజరై సహకరించారని, అందుకు అందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి సగౌరవంగా ఆహ్వానం పలకడంలో పొరపాటు జరిగిందని, ఇది బాధాకరమైన విషయమని, దీనికి అందరం చింతిస్తున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

**ఎంపీ వేమిరెడ్డికి అందరి తరపున క్షమాపణ: మంత్రి ఆనం**

డీఆర్‌సీ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డిని సగౌరవంగా ఆహ్వానించకపోవడంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందరి తరపున క్షమాపణలు చెప్పారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు అగౌరవంగా వ్యవహరిస్తే ఊరుకోబోమని, ప్రజాప్రతినిధులను తప్పకుండా గౌరవించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి విషయంలో పశ్చాత్తాప పడుతున్నాం, అందరం బాధను వ్యక్తీకరిస్తున్నామన్నారు. ఇలాంటి లోపాలు మళ్ళీ జరగకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం ఆదేశించారు.

**త్వరలో జిల్లాలో ఎయిర్‌పోర్టు : మంత్రి నారాయణ**

దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పోర్టులు, ఎయిర్‌పోర్టులు అవసరమని, వీలైనంత త్వరలో దగదర్తిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు, ఇందుకు ఢిల్లీలో చర్చించామని, కమిటీ కూడా పరిశీలనలకు వస్తోందని మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుపై ఎస్పీకి ఆదేశాలిచ్చామని, చింతారెడ్డిపాలెం, కనుపర్తిపాడు కూడళ్ల వద్ద ఫ్లైఓవర్ వంతెనల నిర్మాణానికి ఇప్పటికే ఎన్‌హెచ్ అధికారులతో చర్చించినట్లు చెప్పారు.

**కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలి: ఎమ్మెల్యే సోమిరెడ్డి**



వరి, పత్తి, పొగాకు, మిర్చి, రొయ్యలు, చేపల రైతులకు ప్రయోజనం కలిగించేలా అదానీ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణకు ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరిస్తే వ్యవసాయ ఉత్పత్తులతో పాటు చేపలు, రొయ్యలకు మంచి ధర లభిస్తుందనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. జిల్లాలోని జలాశయాల్లో 117 టీఎంసీలకు పైగా నీరు నిల్వ ఉండటం శుభపరిణామం. ఇంకా వరద వచ్చే అవకాశం ఉండటంతో ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటే రెండో పంటకు కూడా ఢోకా ఉండదు. ఐదేళ్ల తర్వాత కాలువలపై ఓ అండ్ ఎం పనులు జరుగుతున్నాయి. రైతుల భాగస్వామ్యంతో పారదర్శకంగా కాలువల్లో పూడిక తొలగింపు జరుగుతోంది. వైసీపీ పాలనలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరగాలి. ఇప్పుడు రూ.24 కోట్ల నిధులతో 375 పనులను పారదర్శకంగా చేపడితే...గతంలో రూ.18.50 కోట్లను ఐదు ప్యాకేజీలుగా విభజించి దోచుకున్నారు. సీఈ రిజెక్ట్ చేసిన పనులను అప్పటి ఎస్ఈ ప్యాకేజీలుగా చేపట్టడంలో ఆంతర్యమేంటి.. రెండేళ్ల మెయింటెనెన్స్ పీరియడ్‌ను ఆర్నెళ్లకు ఎందుకు తగ్గించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మూలనపడిన వ్యవసాయ యాంత్రీకరణ, మైక్రో ఇరిగేషన్, భూసార పరీక్షలు తిరిగి ప్రారంభం కావడం ఆనందదాయకం. 100శాతం సబ్సిడీతో గతంలో జరిగిన సూక్ష్మ పోషకాల పంపిణీని కూడా తిరిగి చేపట్టాలి. జిల్లాలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉంది. వేలాది మంది కనీసం ఆధార్ కార్డుకు కూడా నోచుకోకపోవడం బాధాకరం. గిరిజనుల జీవితాల్లో మార్పు తేవడానికి నా వంతుగా ఈ నెల 8వ తేదీన వెంకటాచలం మండలంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నాను. ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా గిరిజనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందని సోమిరెడ్డి అన్నారు.

**జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు : కలెక్టర్ ఆనంద్**

జిల్లాలో వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో జల్‌జీవన్ మిషన్ పనులు, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రోడ్ల మరమ్మతులు చేపడుతూ గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులకు నియోజకవర్గానికి రూ.80 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.43 కోట్లు జిల్లాకు మంజూరైనట్లు చెప్పారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచినీటి పథకాలను నిర్మించి పంచాయతీలకు అప్పగిస్తామని, వాటి నిర్వహణను పంచాయతీలే చూసుకోవాలని చెప్పారు. ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు లేని గిరిజనులను పదివేల మందిని గుర్తించి, వీరికి స్పెషల్ డ్రైవ్ ద్వారా గత మూడునెలల్లో సుమారు వెయ్యిమందికి కార్డులు ఇప్పించామని, వీటిపై కూడా పూర్తిస్థాయిలో సమీక్ష చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల ఏపీఐఐసీ భూములకు సంబంధించి రైతులకు నగదు చెల్లించామని, దీనికి అటవీశాఖ అభ్యంతరాలున్న దృష్ట్యా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు.

# టీడీపీ పుట్టిందే ప్రజల కోసం



- ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పార్టీ
- ఎన్నారై న్యూజిలాండ్ టీడీపీ మీట్ అండ్ గ్రీట్‌లో ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్ర వర్మ
- తెలుగుదేశం పార్టీ న్యూజిలాండ్ వెబ్‌సైట్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు
- ప్రజలను చైతన్యం చేయడంలో ఎన్నారైల పాత్ర ఎనలేనిదని ప్రశంసలు



వెల్లింగ్‌టన్ (చైతన్యరథం): ప్రజల కోసం, ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం ఎన్నారై న్యూజిలాండ్ తెలుగుదేశం ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలిసి ఏలూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో పార్టీని స్థాపించిన ఆయన ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం నినాదంతో ప్రతి ఒక్కరి గుండెల్లో పార్టీని నింపారన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రజల సంక్షేమం కోసం, ప్రజల కష్టాలు తీర్చడం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అఖండ విజయం సాధించిందని, ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు బాటలు వేస్తే, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు ధ్వంసమయ్యాయన్నారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలపడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. విదేశాల్లో ఉంటూ రాష్ట్రానికి మంచి జరగాలనే లక్ష్యంతో పనిచేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఏమీ ఆశించకుండా రాష్ట్ర భవిష్యత్తుకు , ప్రజల అభ్యున్నతికి పాటుపడడం ఆదర్శనీయమన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగిన సమయంలో ప్రజలను చైతన్యం చేయడంలో ఎన్‌ఆర్‌ఐల పాత్ర అమోఘం అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించినప్పుడు 100 దేశాలలో నిరసనలు చేపట్టారని, ఆ సమయంలో మీరు సైతం నిరసన తెలుపడం, మద్దతు ఇవ్వడం మర్చిపోలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా న్యూజిలాండ్ తెలుగుదేశం పార్టీ వెబ్‌సైట్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దుకూరు దిలీప్, ప్రతాపరెడ్డి, మజీద్, సామ్యూల్, జితేంద్ర, నిమ్మగడ్డ మమత, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన పెన్షన్లు మంజూరు

▲ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి
▲ రొద్దంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న మంత్రి
▲ మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తాం
▲ మండల కేంద్రాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం







పెనుకొండ (చైతన్యరథం): త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన రొద్దంలో ఆదివారం ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. ఆటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు... తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారన్నారు. ఆ వర్గాల వారికి సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల బాంధవుడైన అన్న ఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో తన జన్మధన్యమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజకవర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. టీడీపీ పార్టీ కార్యాలయాలను కూడా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**త్వరలో నూతన పింఛన్లు మంజూరు**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ఉచిత ఇసుక, మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకాలను సీఎం చంద్రబాబునాయుడు ఇప్పటికే శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వితంతవులకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6వేలకు పెన్షన్లు పెంచారన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన నిమిత్తం మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. రూ.860 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని శనివారం నుంచి చేపట్టామన్నారు. రూ.25 కోట్లకుపైగా నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. రొద్దం మండలంలో ఎంజేపీ స్కూల్‌ను రూ.22.50 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రొద్దం మండల ఎంజేపీ స్కూల్‌కు అప్పటి ఎమ్మెల్యే పార్థసారథి అనుమతులు, నిధులు తీసుకొచ్చారన్నారు. తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, ఆ నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరస్తూ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు.

**మీ నమ్మకాన్ని పెంచేలా పనిచేస్తా...**

టీడీపీ సభ్యత్వ నమోదులో జిల్లాలో పెనుకొండ నియోజక వర్గాన్ని ముందంజలో ఉంచేందుకు కార్యకర్తలందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ అధినాయకత్వం పనిచేస్తోందన్నారు. రూ.100 సభ్యత్వానికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఇచ్చేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. రొద్దం అంటేనే...టీడీపీ అని, టీడీపీ అంటే రొద్దం అని పేరుందన్నారు. గత ఎన్నిల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించిన పెనుకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిపై విస్తృతంగా ప్రచారం



- కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్ణయం
- నెల్లూరులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్ అధ్యక్షతన మూడు పార్టీల సమావేశం
- కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణపై చర్చ
- సోమశిల, కండలేరు జలాశయాల అభివృద్ధికి కృషి చేస్తానన్న మంత్రి ఫరూక్

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని మూడు పార్టీల సమన్వయ సమావేశంలో నిర్ణయించామన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకుల సమన్వయ సమావేశం ఆదివారం జరిగింది. సాగునీటి సంఘాల ఎన్నికలు, కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, నియోజకవర్గాల వారీగా కూటమి నాయకుల మధ్య సమన్వయం, జిల్లా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, దేవాలయ పాలకమండళ్ళు, ఏఎంసీ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల భర్తీ, ఇతర అంశాలు అజెండాగా సమావేశం సాగింది.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు, కావలి, కోవూరు, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్ కుమార్, నూనె మల్లికార్జున యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాతో తనకు కొన్నేళ్లుగా అనుబంధం ఉందన్నారు. కృష్ణ పట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణపై సమావేశంలో చర్చించామని తెలిపారు. సోమశిల, కండలేరు జలాశయాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

జిల్లాలో నామినేటెడ్ పదవులు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై దృష్టి సారించామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో నీటి సంఘాల ఎన్నికలు నామినేటెడ్ పోస్టులపై ప్రధానమైన చర్చ సాగిందని అన్నారు. మూడు పార్టీలను సమన్వయం చేసుకుంటూ, పాత ఫార్ములాతోనే ముందుకెళ్తామని మంత్రి ఆనం వెల్లడించారు.

# వైసీపీ పాలనలో దివాళా అంచులకు రాష్ట్రం

- ఏ రాష్ట్రానికీ లేనంతగా ఏపీకి అప్పులు
- ఆదాయంలో సగం వడ్డీలకే
- ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడతారని సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం
- మీడియా సమావేశంలో లోక్‌సత్తా జయప్రకాష్ నారాయణ



విజయవాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీకి ప్రస్తుతం రూ.9.64 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ఆదాయంలో సగానికి పైగా వడ్డీ చెల్లించేందుకే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయంలో మూడింట రెండొంతులు వడ్డీలకే పోతున్నాయని జయ ప్రకాష్ నారాయణ తెలిపారు. దేశంలో ఇలాంటి పరిస్థితి ఏ రాష్ట్రానికీ లేదని ఆయన అన్నారు. అప్పుల భారం 20 శాతం ఉండాల్సి ఉండగా.. రాష్ట్రంలో ఏకంగా 68 శాతానికి వెళ్లిందని నారాయణ తెలిపారు.

**గత పాలకులది నేరపూరిత నిర్లక్ష్యం**

దేశంలో ఏ రాష్ట్రానికీ ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నంత అప్పు లేదు. గత ఐదేళ్ల పాలనలో ఏపీ పాలకులు నేరపూరిత నిర్లక్ష్యం వహించారు. వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టిపై దృష్టి పెట్టకుండా కేవలం బటన్ నొక్కడం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. జగన్ సర్కార్ ఏపీలో రోడ్లను అధ్వాన్నంగా మార్చేసింది. గత ప్రభుత్వం రాష్ట్రం దివాలా తీసే పరిస్థితి తీసుకువచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేని తనంగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్ర పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. వారి పాపపు భారాన్ని మోయాల్సింది నేడు తెలుగు ప్రజలే. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే సామర్థ్యం చంద్రబాబుకే ఉంది. ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షోభం నుంచి బయట పడేందుకు అపార అవకాశాలు ఉన్నాయి. ఏపీ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు రోడ్ మ్యాప్ రూపొందించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం విద్యను అందించే విషయంలో ప్రతి విద్యార్థిపై దాదాపు లక్ష రూపాయలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వ బడుల్లో నూటికి 80 మంది విద్యార్థులు చదువులో బాగా వెనుకబడి ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పిల్లల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యం పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని జయప్రకాష్ అన్నారు.

**అమరావతి అభివృద్ధి చెందాలి**

రాజధానిగా అమరావతి ముమ్మాటికీ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా చిన్నపట్టణాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. రోడ్డు రవాణా, ప్రజారవాణా అభివృద్ధి చేయాలి. రాష్ట్రంలో కక్షలు, కార్పణ్యాలను పక్కన పెట్టాలని కోరుతున్నా. సమాజాన్ని అల్లకల్లోలం చేయవద్దని వేడుకుంటున్నా. దేశ, రాష్ట్ర భవిష్యత్తును కాపాడేలా నేతలు చర్యలు తీసుకోవాలని జయప్రకాష్ హితవు పలికారు.



# మత సామరస్యాన్ని కాపాడే సీఎం చంద్రబాబునాయుడు

## ◆ఎంపి కేశినేని శివనాథ్ స్పష్టీకరణ

విజయవాడ, చైతన్యరథం: పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని సూచించింది తెలుగుదేశం పార్టీయేనని, ఈ బిల్లు విషయంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పడటానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. మత సామరస్యాన్ని కాపాడేది సీఎం చంద్రబాబు అని ప్రశంసించారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురం ఈద్గా మైదానంలో ఆదివారం జమాఅతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన వక్ఫ్ పరిరక్షణ మహాసభ కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ , నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు కూలంకషంగా అన్ని ముస్లిం జమాతులతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఏరోజు కూడా ముస్లిం సమాజ అభీష్టానికి వ్యతిరేకంగా పనిచేయదని, చేయలేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ముస్లిం సమాజం అభివృద్ధి కోసం, వక్ఫ్ ఆస్తులు ఏవిధంగా కాపాడాలని నిరంతరం ఆలోచిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో జామాఅతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ , జామాఅతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అబ్దుల్ రఫీక్ , టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతవుల్లా , టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఎస్. బేగ్ , జామాఅతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ , ముస్లిం ప్రధాన సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ముమ్మిడివరం, చైతన్యరథం: ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన 39 మంది లబ్ధిదారులకు 30 లక్షల 64 వేల 343 రూపాయల చెక్కులను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆదివారం అందజేశారు. పేదలకు వైద్యం ఆర్థికంగా భారం కాకూడదనే దృక్పథంతో కొంత ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, వాడ్రేవు వీరబాబు, అర్దాని శ్రీను, చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమార్, బొంతు శ్రీరాములు, మందాల గంగ సూర్యనారాయణ, టేకుముడి లక్ష్మణరావు, సాగిరాజు సూరిబాబు రాజు, కాకర్లపూడి రాజేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



కదిరి నుండి రాయచోటి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కొత్తగా తెచ్చిన 4 హిటాచి జెసిబి వాహనాలను ప్రారంభించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# కార్యకర్తల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

## ◆ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి

## ◆బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు



పెనుకొండ, చైతన్యరథం: కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 5 మండలాల క్లస్టర్ ,యూనిట్, బూత్ ఇంచార్జి , ఫీల్డ్ అసిస్టెంట్ , డీలర్ , యానిమేటర్ల , టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం100 రూపాయలేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్‌తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని మంత్రి సవితమ్మ తెలియచేసారు. సభ్యత్వ నమోదును ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని కోరారు. భవిష్యత్‌లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా, కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని మంత్రి సవితమ్మ తెలిపారు.

నియోజకవర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెనుకొండలోఉన్నాయని, మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమలు భవిష్యత్తులో పెనుకొండకు రానున్నాయని మంత్రి తెలిపారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని నాలుగు నెలల్లోనే చేసి చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని మంత్రి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సవిత

పెనుకొండ, చైతన్యరథం: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం మరువపల్లిలోని ఎంజెపి స్కూల్ విద్యార్థులకు ఆదివారం నోటు పుస్తకాలు , పెన్నులు మంత్రి సవిత ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ తనను కలవడానికి వచ్చిన వారు పూలమాలలు, బోకేలు తేవద్దని చెప్పగా గత నాలుగు నెలల నుండి వారు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో నేడు ఆ పుస్తకాలున పెన్నులను మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలోని విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగుడిని ఆదుకున్న వీపీఆర్ ఫౌండేషన్

## ◆బ్యాటరీ ట్రైసైకిల్ అందచేసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

## ◆వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగుడి కుటుంబ సభ్యులు

నెల్లూరు, చైతన్యరథం: ఉదయగిరి మండలం సంజీవరావుపల్లి గంగులవారి చెరువు గ్రామానికి చెందిన బడబాగ్ని కేశవరాజుకు ఆదివారం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందజేశారు. కేశవరాజు ప్రమాదంలో ఓ కాలు కోల్పోయాడు. ఊత కర్రల సహాయంతో నడిచే కేశవరాజు కాలు తీసి కాలు వేయడమే కష్టంగా ఉండేది. అంగవైకల్యంతో నడవలేని నిస్సహాయులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలోని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ ఇస్తున్నారని తెలుసుకున్నాడు. నెల్లూరు నగరంలోని మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసానికి చేరుకున్న కేశవరాజు వేమిరెడ్డి దంపతులకు తన దీన స్థితిని వివరించాడు. వెంటనే స్పందించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బడబాగ్ని కేశవరాజుకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ అందచేశారు. నడవలేని నిస్సహాయ స్థితిలో వున్న తనకు ట్రైసైకిల్ అందచేసిన వేమిరెడ్డి దంపతులకు కేశవరాజు కృతజ్ఞతలు తెలియజేశాడు.



# కష్టపడ్డ వారికి టీడీపీలో గుర్తింపు

## ◆నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టీకరణ

## ◆వావిలేటిపాడులో వైసీపీ నుండి టీడీపీలో చేరిక



నెల్లూరు రూరల్, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 12వ డివిజన్, వావిలేటిపాడుకు చెందిన వైసీపీ నాయకులు గున్నం చంద్రమౌళి, మోచర్ల మోహన్, కొల్లపూడి నాగరాజు, కుందా రమేష్, వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ, నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తల గౌరవం కాపాడతానని అన్నారు. నేను, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతా ప్రభాకర్ రెడ్డి, ఎమ్.శ్రీనివాసులు, రవి రెడ్డి, సుధాకర్, విజయ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అభివృద్ధి చూసి టీడీపీ వైపు ఆకర్షితులవుతున్న వైసీపీ నేతలు

- విజయవాడ ఎంపి శివనాథ్ స్పష్టీకరణ
- వెస్ట్‌లో వైసీపీకి మరో షాక్
- టీడీపీలో చేరిన వైసీపీ నేత మాదాల తిరుపతిరావు యాదవ్
- పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్



విజయవాడ, చైతన్యరథం: జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమనం పాలైందని, సొంత పార్టీ నేతలనే వైసీపీ పెద్దలు ఇబ్బందులకు గురిచేసిన విషయం గ్రహించిన ఎసీపీ నాయకులు ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్‌లో వైసీపీ నాయకుడు మాదాల తిరుపతిరావు యాదవ్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో మద్దతుదారులు భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. ఎంపి కేశినేని శివనాథ్, మాదాల తిరుపతిరావు యాదవ్‌కి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ బలమైన శక్తిగా తయారైందన్నారు. టీడీపీకి కార్యకర్తలే బలమంటూ కార్యకర్తలను ఉత్సాహపర్చారు. సీనియర్ నాయకులతో మమేకమై అందరూ కలసి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ విజన్ వున్న నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. వైసీపీ నాయకులు చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు.

అనంతరం మాదాల తిరుపతయ్య మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలను వాడుకుని వదిలేస్తుందన్నారు. బీసీ నేతగా ఆ పార్టీలో ఎన్నో అవమానాలు పడినట్లు తెలిపారు. తనతో సహా వైసీపీని వీడి వంద మంది కార్యకర్తలు టీడీపీలో చేరినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మోరబోయిన రాంబాబు, టీడీపీ నాయకులు ఉనికి కొండ, ప్రసన్నలక్ష్మీ, ఖాలేషా, కొండయ్య, పూజల శ్రీనివాస్‌లతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఉండాలి

- వరి ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులకు స్థలాలు కేటాయించండి
- ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందుకోలేక పోతున్న గిరిజనులు
- ఇరిగేషన్ శాఖలో చిరుద్యోగులైన లష్కర్లకు సకాలంలో జీతాలు చెల్లించండి
- జిల్లా రివ్యూ కమిటీ సమావేశంలో కోవూరు సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



కోవూరు, చైతన్యరథం: ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేక గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా పరిషత్ హాల్‌లో ఆదివారం జరిగిన జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్‌లో పాల్గొన్న ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను మంత్రులు, అధికారుల దృష్టికి తెచ్చారు. చాలా గ్రామాలలో నిచ్చెనలు లేకపోడంతో స్థానిక పంచాయతీ సిబ్బంది ఓవర్‌హెడ్ ట్యాంకులు ఎక్కి శుభ్రం చేయలేకపోతున్నారని, దాంతో గత్యంతరం లేక కలుషిత నీళ్లే తాగాల్సి వస్తున్నదన్నారు. గ్రామీణ నీటి సరఫరా సంస్థ , పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ప్రజలను అనారోగ్యాల పాల్జేస్తున్నారన్నారు. చాలా గ్రామాలలో తాగునీటి సరఫరాకు సంబంధించిన మోటార్ల రిపేర్ల విషయంలో కూడా సంబంధిత అధికారులలో స్పందన కరువైందన్నారు. ముదివర్తి గ్రామంలో మోటారు రిపేర్ వచ్చి నాలుగు రోజుల పాటు గ్రామస్థులు తాగునీటికి పడ్డ ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా జిలా పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్ ద్వారా 36. 63 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన పనులు మొదలు పెట్టడంలో జాప్యానికి గల కారణాలు వివరించాలని ఆమె కలక్టర్ ఆనంద్‌ను ప్రశ్నించారు. డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో ముఖ్యంగా కాలువల ద్వారానే వ్యవసాయం సాగుతుందని, సాగునీటి కాలువల మరమ్మతుల కోసం కేటాయించిన నిధులు సరిపోవని తెలిపారు.

ఇరిగేషన్ శాఖలో చిరుద్యోగులైన లష్కర్లకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఇరిగేషన్ శాఖలో ఉన్నతాధికారుల కారణంగా లష్కర్లకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కళ్ళాలకు సంబంధించి స్థలం కేటాయించేలా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కోరారు. మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని, వరి రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఆధార్ కార్డులు లేక గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అలాగే బర్త్ సర్టిఫికెట్లు, స్థిర నివాసం లేని కారణంగా చాలా మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేక రేషన్ కార్డు తదితర ప్రభుత్వ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. నిరక్షరాస్య గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి గిరిజనులందరికి ఆధార్ కార్డులు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు.



మంత్రులు, ఎమ్మెల్యేలకు వేమిరెడ్డి దంపతుల ఆత్మీయ ఆతిథ్యం

జిల్లా రివ్యూ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకై తొలిసారిగా నెల్లూరు నగరానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫారూఖ్‌కు వేమిరెడ్డి దంపతులు ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు. ఇన్‌చార్జ్ మంత్రి ఫారూఖ్‌తో పాటు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వేమిరెడ్డి నివాసానికి విచ్చేసారు. భోజనానంతరం ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తమ నియోజకవర్గాలలో సమస్యలను మంత్రుల దృష్టికి తెచ్చారు. సౌహార్ద పూరిత వాతావరణంలో జరిగిన ఆత్మీయ చర్చల్లో పార్టీకి సంబంధించిన విషయాలతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లె పండుగ పేరిట పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేలు మంత్రులకు వివరించారు. సావధానంగా విన్న మంత్రులు బడ్జెట్ సమావేశాల అనంతరం అభివృద్ధి పనులకు నిధులను అందచేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మంత్రులతో కలిసి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే జిల్లా రివ్యూ కమిటి మీటింగ్‌లో వేమిరెడ్డి దంపతులు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతిని ఈనెల 18వ తేదీన జిల్లా కేంద్రమైన అనంతపురంలో అధికారికంగా నిర్వహణ కోసం రాష్ట్ర కురుబ సంఘం నాయకులు, కురుబ కులస్తులతో చర్చించిన బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత.



# 21న అగ్నికుల క్షత్రియులకు పరిహారం సొమ్ము చెల్లింపు

- ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు వెల్లడి

ముమ్మిడివరం, చైతన్యరథం: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఈనెల 21న ఓఎన్‌జీసీ సంస్థ నుండి అగ్నికుల క్షత్రియులకు ఇవ్వవలసిన నష్టపరిహారం సొమ్మును పంపిణీ చేయనున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 23,458 మందికి 149 కోట్ల 99 లక్షల 74 వేల 894 రూపాయలు ఓఎన్‌జీసీ సంస్థ చెల్లించడానికి అంగీకరించిందన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, పార్లమెంటు సభ్యుడు గంటి హరీష్ బాలయోగి, జిల్లా కలెక్టరు, ఇతర అధికారుల సమక్షంలో సంస్థ వారు అంగీకరించినట్లు తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో 20878 మందికి రూ.133,50,01,954 చెల్లించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క లబ్ధిదారునికి 63,943 రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, వాడ్రేవు వీరబాబు, అర్దాని శ్రీను, దండుప్రోలు సత్యం, బొమ్మిడి లింగేశ్వర రావు, సంగాని సూర్యనారాయణ, సంగాని వెంకటేష్, మందాల గంగ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అనితకు ఘన స్వాగతం

తిరుపతి, చైతన్యరథం: రాష్ట్ర హెూంశాఖ మంత్రి వగలపూడి అనిత జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆదివారం తిరుపతి విమానాశ్రయంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. వడమాలాపేట ఎస్టీ కాలనీలో చిన్నారి అత్యాచారం, హత్య ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి పది లక్షల రూపాయల చెక్కును అందజేయడంలో భాగంగా మంత్రి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుపతి విమానాశ్రయంలో మంత్రి అనితకు తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, టీడీపీ మాజీ అధ్యక్షుడు దంపూరి భాస్కర్ యాదవ్ తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు బ్యాంక్ శాంతమ్మ, మునిశేఖర్ రాయల్, పోకల జనార్దన్ , వెంకట్ , తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# సంక్రాంతి కానుకగా గుంతలు లేని రోడ్లు

◆ చంద్రబాబు పాలనలో గ్రామీణ రహదారులకు మహర్దశ

◆ అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

◆ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బుచ్చి- ఊటుకూరు రోడ్డు విస్తరణకు రూ.29 కోట్లు

◆ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టీకరణ





కోవూరు, చైతన్యరథం: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్ల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శించారు. నెల్లూరు జిల్లా కొడవలూరు రైల్వే గేట్ సమీపంలో 'గుంతల రహిత ఆంధ్రప్రదేశ్' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొత్త రోడ్లు వేయకపోగా కనీసం గుంతలు పడ్డ రోడ్లపై తట్టెడు మట్టి వేసి పూడ్చిన పాపాన పోలేదన్నారు. టిడిపి, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రోడ్లకు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్నారు. అధ్వాన పరిస్థితిలో వున్న రోడ్ల కారణంగా నిత్యం ప్రమాదాలతో ప్రజలు అవస్థలు పడుతున్న కారణంగా కొత్త రోడ్లు వేసే వరకు గుంతలు పడ్డ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'గుంతల రహిత ఆంధ్రప్రదేశ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

గుంతలు పడ్డ రోడ్లను బాగు చేసే కార్యక్రమం తలపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు మండలాలలో దాదాపు 62 కిలోమీటర్ల మేర గుంతల రోడ్లు వున్నాయని ఆర్ అండ్ బి ఇంజనీర్లు గుర్తించడం జరిగిందన్నారు. రోడ్ల ప్యాచ్ వర్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోవూరు నియోజకవర్గానికి ఒక కోటి ఐదు లక్షల రూపాయలు నిధులు విడుదల చేసిందన్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమం జనవరి 15 అంటే సంక్రాంతి లోపు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఇటీవల 'పల్లె పండుగ' పేరిట ప్రతి మండలానికి కోటి రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతాలలో కొత్త సిమెంట్ రోడ్ల నిర్మాణాలతో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులే కాకుండా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వం నుంచి కోవూరు నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణానికి 49 కోట్ల రూపాయలు నిధులు సాధించుకున్నామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులతో పాటు కొడవలూరు తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి, వెంకట సుబ్బారావు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీఎం శేఖర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు నాయకులు మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, తువ్వర ప్రవీణ్ కుమార్, నాపవెంకటేశ్వర్లు నాయుడు, పాటు రమేష్ బాబు, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జీలానీ బాషా, పంది శ్రీనివాసులు, పుట్ట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ప్రయోజనాలపై దృష్టి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు నియోజకవర్గ పరిధిలో రైతాంగ ప్రయోజనాల కోసం పాటుపడతానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం మండల నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు మండలాల రైతుల విజ్ఞప్తి మేరకు నారుమళ్ల అవసరాల కోసం ఆమె సదరన్ ఛానల్ ద్వారా 100 ఈస్టర్న్ ఛానల్ ద్వారా 80 క్యూసెక్కుల నీటిని ఆదివారం విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్‌లో గత కొన్నేళ్లుగా పూడిక తీయని కారణంగా పూర్తి సామర్థ్యం మేరకు నీళ్లు నిల్వ చేయలేకపోతున్నట్లు రైతు సంఘ నాయకులు తన దృష్టికి తెచ్చారన్నారు. పూడిక తీయడమా.. ఎత్తు పెంచి కరకట్ట పటిష్టంగా ఉండేలా రివీట్ చేయించడమా అన్న విషయం పై సీనియర్ ఇరిగేషన్ ఇంజినీర్ల సలహా తీసుకొని ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి రిజర్వాయర్ పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం కనిగిరి రిజర్వాయర్ లో 2 టీఎంసిల నీళ్ళున్నాయని సోమశిల జలాశయం నుంచి సంగం బ్యారేజి ద్వారా కనిగిరి రిజర్వాయర్‌కు 500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుందన్నారు. సోమశిల డ్యామ్ లో దాదాపు 66 టీఎంసిలకు పైగానే నీటి నిల్వలున్న నేపథ్యంలో నెల్లూరు డెల్టా ప్రాంత రైతాంగానికి ఎటువంటి సాగునీటి సమస్యలు రావని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరించి పర్యాటక కేంద్రగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు.

# హోమియోపతి వైద్యాన్ని ఆదరిద్దాం

◆ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు పిలుపు



విజయవాడ, చైతన్యరథం: హోమియోపతి వైద్యానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఉందని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు అన్నారు. ఆదివారం విజయవాడ నగరంలోని 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలో ఉన్న కేర్ ద షేర్ మున్సిపల్ హైస్కూల్, గాంధీజీ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హోమియో వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎస్.ఎస్.బి గ్లోబల్ వెల్ఫేర్ ట్రస్ట్, గుడివాడ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా మాట్లాడుతూ, చాలామందికి వైద్య చికిత్స అందుబాటులో లేని పరిస్థితుల్లో హోమియోపతి వారికి ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుడిగా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన గాంధీజీ మహిళా కళాశాల యాజమాన్యాన్ని బొండా ఉమ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాగవంశ సాధికార సమితి కన్వీనర్ ఎరుబోతు రమణారావు, గాంధీజీ మహిళా కళాశాల యాజమాన్యం కాంతారావు, పిచ్చేశ్వరరావు, ప్రిన్సిపల్ రమణి, దేవర సత్యనారయణ, మచ్చ ఇమ్మనుఎల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

◆ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టీకరణ

◆ సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేత

రామచంద్రపురం చైతన్యరథం : కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2.95 లక్షలు చెక్కులను మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం రామచంద్రపురంలోని క్యాంప్ ఆఫీసులో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్థిక సహాయంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆరోగ్యం మెరుగుకోసం ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నిధులు మంజూరుకు సహకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోండి

◆ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

నందిగామ, చైతన్యరథం: ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదుకు గడువు 6 వరకు మాత్రమేనని, అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదివారం కోరారు. ఫారం-18ను పూర్తి చేయటంతో పాటు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీపై గజిటెడ్ అధికారితో సంతకం చేయించి జతపరచాలన్నారు. అలాగే ఆధార్, ఓటరు కార్డు జిరాక్స్ కాపీలను కూడా జత చేయాలన్నారు.

నందిగామ పట్టణం, జుజ్జూరు, పంచాయతీ కార్యాలయం, కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం, చందర్లపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి సిబ్బంది ఆన్‌లైన్‌లో ఓటు నమోదుకు దరఖాస్తు చేస్తారని, పట్టభద్రులు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.





జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.